The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

హైదా్రబాదు, (దక్కన్.)

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn) WEDNESDAY 21 12-32

ఒకపరము .... ప్రాంత్రికలకు ... పలకు పరిమితి లేదు

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౪ అంగీరస సం॥ మార్గశిర బ॥ ౯ బుధవారము ౧౨-౩-౧౩౪౨ ఫ॥ { సంచిక ౬౩

హరిజన దినమును గడప వలసిన విధము

మహాత్ముని సందేశము

అస్పృశ్యతా ప్రతిఘట నోద్యమ దినమునకై గాంధిమహాత్ముడీ క్రిందిసందేశము నిచ్చినాడు:—

"అస్పృశ్యతా ప్రతిఘటన సభయొక్క కేంద్రవర్గము డిశంబరు ౧౮ వ తేది ఆదివారమును అస్పృశ్యతా నిర్మూలనమునకై ఏర్పరచినది. అస్పృశ్యతా నిర్మూల నోద్యమమువలన పుట్టిన యాశ ఆనాడు ఇండియాలోని ప్రతిపల్లెలోను హరిజనుల నివాసములను జొచ్చునని నాయాశ.

ఇదియొక పెద్దయాత్మ శుద్ధ్యుద్యమము. ఇందు ప్రతిహిందువును తన హరిజన సోదరీసోదరులకు కొంచమైనను సేవజేయగలడు. సనాతన మిత్రులయొక్క వాదములను సేనింతవరకు శ్రద్ధాభక్తులతోను నిష్కల్మషచిత్తముతోను వినుచుంటిని. హిందూ మతమునకు వారు చెప్పునదే యర్థమని నాకు నమ్మకమును గల్గించుటకు వారు ప్రయత్నించునంతవరకు నేనట్లే వినుచుండగలను. అయినను హిందూ శాస్త్రములన్నింటిని మొత్తముమీద విచారించినచో యిప్పుడనుసరింపబడునట్టి అస్పృశ్యతకు హిందూశాస్త్రముల యందు ప్రమాణములేదను నమ్మకము నాకంత కంతకు హెచ్చుచునే యున్నది

ఇప్పుడు పాటించుచున్నట్టి అస్పృశ్యతకు యిప్పుడు చెప్పబడుచున్నట్టియర్థము ప్రతిధర్మ సిద్ధాంతమునకును విరుద్ధమని నిస్సందేహముగ జెప్పవచ్చును కాబట్టి యీ దురాచారమును మనలో లేకుండ జేయుటయున సవర్ణహిందువు లీకాలమున యాచరించిన యొకగొప్ప శుద్ధికార్యముగను. అందువలన కేంద్రవర్గ మేర్పరచిన పద్ధతిని అందరును అనుసరింతురని నమ్ముచున్నాను. తాము దేవాలయ ప్రవేశమున కొప్పుకొన జాలమనెడు కారణముచే సవర్ణహిందువులు ప్రస్తుతోద్యమమునకు దూరముగ తొలగియుండరాదని నేను వారి నడుగుచున్నాను. ఏమానవునికి గాని సేవజేయుటమత సిద్ధాంతములకు విరుద్ధము గాజాలదు. హిందూ మతము హరిజనులను హిందూసంఘమునందు ఒకరినిగా పరిగణించుచున్నది. కాబట్టి వారిసేవ హిందూమతమునకు విరుద్ధముగా జాలదు. హరిజనులు మనము నిరసించిన భగవంతుని బిడ్డలు వీరిని సేవించుట కెన్నియో కరుణాకార్యములున్నవి.

అవధూత స్వామియను వారియొక్క ఉపవాసమును గూర్చి నేను వార్తాపత్రికలలో ఒకభాగమును జూచినాను. వీరు కొన్ని నెలల క్రిందట నాకు గొన్నిజాబులను వ్రాసియుండినది నిజమే. నాకు పలుమారు వచ్చు పెక్కుజాబులవలెనే అవి పెద్దవిగను, అసంగతములుగను, అనాకాంక్షములుగను ఉండెను. ఈ జాబులను వ్రాసియుండినవారికి మనస్సు చెదిరియుండునని నాకుతోచెను. ఆ జాబులలో అతడు ౧౯౨౦ లోనో ఆ ప్రాంతమందో నన్నుకలసికొని యుంటినని జెప్పెను. నాకట్టి సంబంధమేమియు జ్ఞప్తి యందులేదు. అదేమాట నేనతనికి వ్రాసితిని. ఇట్లు ... దని అతడు మరల జాబువ్రాయలేదు.

అతడు నన్ను కలిసికొని యుంటినని చెప్పినసమయములో నాకేదో నోటీసు వచ్చియుండినట్లు వార్తాపత్రికలలో కనబడుచున్నది. దీనివిషయమును నాకేమియు తెలియదు. ఇది ఎన్నియో సంవత్సరముల క్రిందట జరిగినది. అప్పుడు ఉపవాసమును మాటయే లేకుండెను.

కొద్దిరోజులక్రిందట యెవరో అవధూతస్వామి ఉపవాసము చేయుచున్నాడనియు, నేను అస్పృశ్యతకు సంబంధించిన ప్రచారముచే నాని... ని ఉపవాసము ... మానవలెనియు నాకు టెలిగ్రాము నిచ్చియుండిరి. టెలిగ్రాము పంపినవానికిస్వామిచే ఉపవాసమును మాన్పింపమని కోరుచు టెలిగ్రాము నిచ్చియుంటిని.

నేను నాజీవిత విశ్వాసము ... భాగము ... నా ... దానిని ... నాచేమాన్పించుట కుపవసించిన ... ప్రతివానికిని ... దృఢవిశ్వాసము భగవంతునివల్లనే కలుగును. కాబట్టి భగవంతుడే దానినుండి మాన్పింపగలడు.

సంస్కరణ ప్రతికూలురకు మహాత్ముని జవాబు

మహాత్ముని యుపవాస నిబంధనలు

మహాత్ముని సందేశము

దేవాలయ ప్రవేశార్థమైన యుద్యమమున గురువాయూరు దేవాలయ ప్రశ్నను విశదీకరించుచున్న నేను తలచి తిని. అయినను కొందరు సనాతనాచార పరాయణులకు మిక్కిలి యుద్యమము వలన సహితము ధర్మమునకు భంగము కల్గునని కలవరపడుచున్నారు. వారు ప్రకటించిన వాదములకు జవాబుగా నేను వ్రాసిన జాబులయందును నేను చెప్పిన దానిని దిగువ నుదహరించుచున్నాను.

౧. ఇప్పటికి ఉపవాసార్థముగ నిర్ణయింపబడిన దేవాలయవిషయమున మాత్రమే యుపవాసము సంకల్పించితిని. సంస్కర్తల దృష్టిలో నీయుపవాసము నకు బహు సంబంధములగు కారణములున్నవి. ఆయుపవాసమునకు కారణము సంస్కరణ ప్రతికూలురు గాని దేవాలయ ప్రవేశానుకూలురు గాని ఆక్షేపించ తగిన దేమియు లేదని నాకు తెలియును. నాయుపవాసపు హద్దులను తెల్పుటకే నేనావిషయము చెప్పినాను.

౨. జనులయభిప్రాయము సంస్కర్తలకు ప్రతికూలమని తేలినపుడు నేను తలపెట్టిన ఉపవాసమును పరిగ్రహింపను. ఇపుడున్న రాజశాసనములు సంస్కర్తల కడ్డుగా నున్నయెడల ఆ యడ్డమును తొలగించు శాసనము చేయుటకు విద్యుక్తమైన పద్ధతి చేయబడి శాసనార్థమగు బిల్లును ప్రవేశపెట్టుటకు రాజప్రతినిధిగారి సమ్మతియు పొందబడనిచో బిల్లు మాత్రము ౧౯౩౩ జనవరి ౨ వ తేదిలోపల శాసనసభనుదాటి రాజాలకపోయిన యెడల, నాకు తెలిసినంతవరకు నా ఉపవాసమును మరియొకసమయమునకు మార్చెదను.

౩. అట్టి దేవాలయములకు బోవువారిలో ఎక్కువ మంది యభిప్రాయమును అనుసరించి బలాత్కారముగా దేవాలయ ప్రవేశము చేయు పద్ధతికి నేనొప్పను.

౪. ఈ యుద్యమము జనులకొరకు కట్టిన దేవాలయముల విషయమునందు మాత్రమే వర్తించును. వ్యక్తుల సొంత దేవాలయములలోని ప్రవేశమును వారి యిష్టము ననుసరించియుండును. సవర్ణ హిందువులకు వర్తించు నిబంధనలే హరిజనులకును వర్తించును.

హరిజనులు హిందువులే అయినను సమస్త హిందువులకు వలెనే వారికి దేవాలయములలో ప్రవేశము నిరాకరింపబడుట న్యాయముకాదని నా యభిప్రాయము. [illegible]

తమ ప్రాచీన గ్రంథములనుండియు శాస్త్రములనుండియు ప్రమాణములను చూపి [illegible] సంస్కర్తలు [illegible] దేవాలయములలోనికి రానిచ్చుట హిందూమతమును [illegible] తెల్పుచున్నారు. [illegible] ఆయుర్వేద సిద్ధాంతములవలె [illegible]

దేవాలయ ప్రవేశమునకై శాసనముచేయ బోవుచున్నారని పత్రికలలో వెలువడుటయు ఆజ్ఞానములను నాకు తెలిసినంతవరకు ఈ చేయబోవు శాసనము ఒక దేవాలయములో పూజ చేయువారిలో ముగ్గురి కిద్దరు శాసనసభవారు మాటించినచో సరియైన పద్ధతి ననుసరించి తమయిష్టమును తెల్పినచో ఆదేవాలయములోనికి యితరులతో సమానముగా హరిజనులనుకూడ రానిచ్చునట్లు మాత్రమే విధించునదియున్నది. ఈమార్గమందేదో మెలుకువ లేదనియు. హేతుబద్ధమగు పెద్దగాని యుంచుకొనదగినది గాదనియు వాదించుచున్నను సంస్కర్తలేమి పాటించదలచినారో సంస్కరణ ప్రతికూలురు సరిగా తెలిసికొనవలయును. ఇపుడు సంస్కరణ ప్రతికూలురు వాస్తవమును విరమించి సత్యవిరుద్ధములగు వచనములతోను నిరాధారములగు మాచనలతోను దోషారోపణలతోను తమ యుద్యమమును సాగించుచున్నారని నాకు చింతగానున్నది. సంస్కరణమందే దోషములేనిచో అపద్ధతులవలన దానికే చెఱుపును గలుగును. అయితే సంస్కర్తలుగాని తత్ప్రతిపక్షులుగాని న్యాయమార్గములగు మార్గముల నవలంబించు పక్షమున హిందూమతమునకు మేలు సంభవింప గలదు.

సుభాసు చంద్రబోసుగారి అస్వస్థత

సుభాసు బోసుగారి ప్రస్తుత దేహస్థితి ఎట్లున్నదో పరిశీలించి నిర్ణయించుటకై గవర్నమెంటువారు నియమించి వైద్యమండలి ఈ డిశంబరు ౫ వ తేదీని పరీక్షజరిపిరి. సుభాసుబోసుగారు మద్రాసునుండి వచ్చిన పిమ్మట మరింత [illegible] శస్త్రచికిత్స వారికిచేయుట కనువైన శీతలప్రదేశము యూరోపు లేదనియు వారునూచించిరి. యూరోపునకు వెళ్లుటకై బోసుగారు గవర్నమెంటువారి ఉత్తరవులకు నిరీక్షించుచున్నారు.

ప్రత్యేకదినిక ప్లేగునివేదిక

ఈక్రింద యిచ్చియున్న సంఖ్యలు హైదరాబాదునగరమందు ప్లేగు ప్రారంభమైనది మొదలుకొని నగరము, చాదర్ఘాటు సరిహద్దుగ్రామములు, సైన్యప్రదేశము లనిడెప్పి [illegible] రువారిమార్గముననున్న ప్రదేశములు—వీటియందు ప్రతిదినము యుద్భవించు ప్లేగు కేసులయొక్కయు మరణములయొక్కయు మొత్తములను చెప్పును

తేది	తగిలినవారు	చచ్చినవారు
౯-౧౨-౩౨	౩౯౫	౨౪౬
౧౦-౧౨-౩౨	౪౦౧	౨౪౯
౧౧-౧౨-౩౨	౪౧౫	౨౫౧
౧౨-౧౨-౩౨	౪౧౨	౨౫౨
౧౩-౧౨-౩౨	౪౧౦	౨౬౨
౧౪-౧౨-౩౨	౪౨౩	౨౬౧
౧౫-౧౨-౩౨	౪౩౮	౨౮౧
౧౬-౧౨-౩౨	౪౪౭	౨౯౪
౧౭-౧౨-౩౨	౪౪౯	౩౦౧
౧౮-౧౨-౩౨	౪౬౫	౩౧౩

కామన్సు సభలో ప్రశ్నలు

లండను. డిశంబరు. ౧౨.

కామన్సుసభలో అష్బ్రిడు నాక్సుగారు అల్వారు సంస్థానమందు మహమ్మదీయుల యుపద్రవస్థితిని గురించి ప్రశ్నించిన, అల్వారు మహారాజుగారు రెవిన్యూ మంత్రి యధ్యక్షతను గాగల యొక యుపసంఘమును ముసల్మానుల మెలులను పరిశీలించుటకై నియమించిరనియు, ఇండియా ప్రభుత్వము వారుకూడ యీవిషయమును తమ దృష్టియందుంచుకొనియున్నారని సరు బట్లరుగారు జవాబిచ్చిరి.

వార్డ్‌లా మిల్నిగారు బొంబాయిలో యూరపియను కాటను బోర్డుకల్గి హిందూస్థాన సందర్భమున జాతీయాశయముల యెడల తెల్పిన సానుభూతికై ప్రభుత్వమువారేమిచేసిరని ప్రశ్నించిరి. ప్రభుత్వమువారికి వణిక్సంఘములవారు చేవాస్ఫీలు పెట్టవలసిన పత్రములు పంపబడెననియు, చేవాస్ఫీలు పెట్టుట ఏ మాత్రము తగదని ప్రభుత్వమువారు చెప్పిరనియు కొన్ని సంఘములు భయపెట్టబడుట చేవాస్ఫీలు చేసిన సందర్భములను విచారించెదననియు బట్లరుగారు ప్రత్యుత్తరమిచ్చిరి.

బట్లరుగారే మరియొక ప్రశ్నకు జవాబునిచ్చుచు నూపిరాసు రైలు పనివారంద్ర సమ్మెను ఇండియా ప్రభుత్వము వారు జాగ్రత్తగా గమనించుచున్నారనియు అయినను సమాధానముగా కుదుర్చుటకుగాను కన్సిలియేషను బోర్డు నేర్పరుప దలచలేదనియుచెప్పిరి. (అ ప్రె)

డాక్టరుఆలంగారి ఆరోగ్యపరిస్థితి

డాక్టరు బి. సి. రాయి. కె యాస్ రాయిగార్లు ప్రెస్సు ద్వారా ప్రకటించినటుల డాక్టరు ఆలంగారికి ప్రస్తుతము యిరువైన్ను మలు విశ్రాంతి చికిత్సపడయుచున్నారు కీళ్ల జబ్బు కారణమైనది. కలకత్తాలో పరీక్షమరల నిర్వహించు కాలములో చేయుచుండు చికిత్స మార్పునుగురించి అప్పుడు నిశ్చయించెదరు.

ఆం యాప్. యాసు వైస్రాయి పనివారు యావన్మందియు సమ్మెకట్ట నిశ్చయించి ఏజంటుకు యూనియనుద్వారా నోటీసిచ్చినారు. ఈ సమ్మెవల్ల కల్గుచిక్కుల నాపుటకై మదరాసు ప్రభుత్వము సాధ్యమైనన్ని ముఖ జేయుచున్నారు.

వినారా

ప్రళయం! ప్రళయం!

అన్నిమతాలు మునిగిపొయ్యే కాలం వచ్చింది. ఎవరన్నారంటరా? అబ్దుల్ జబ్బార్ సాహెబ్ కార్యదర్శి ఉమూరెఆమా దీన్దార్ అంజుమన్ ఆసఫ్‌నగర్ హైద్రాబాదుగారు అంటూన్నారు. ౧౫ దినాలక్రిందట యీయన హైద్రాబాదులో గోడలపై నోటీసులు కొట్టినారు. ఈ నోటీసును చదువుకునేదానికే ౧గంట కాలం పట్టుతుంది. అందుచేత దాంట్లో విషయాలేమిటో తెలుపుతాను వినండి.

బస్వన్న

ఈజబ్బార్ సాబెవరనుకున్నారు. అంజుమనే దీన్దారు కార్యదర్శి. అంజుమనే దీందారంటే నబి లీచర్ బస్వేషర్ గారి సంఘము. ఆయన సంఘము ఇన్నాళ్లు గప్చుప్గా పనిచేస్తూ అది తమాషాగా కనపడలేదని యిప్పుడు వెలుతురులోకి వస్తూన్నారు. ఈసంఘము తరఫున ప్రపంచములో మతాలలో ముఖ్యమైనవాటికి దావత్ ఇచ్చినారు. ప్రపంచములో అలంగీరు మతమొక్కటే వుండాలె. చాలావుంటే తలకాయలు కోసుకొంటారు. ఇదివరలో అట్లా తలకాయలు పుచ్చకాయలవలె కోసివేసిన దాఖలాలున్నవి. అందుచేత యికముందు వక్కటేవుండాలె అట్లా తలకాయలు పుచ్చకాయలవలె కోసివేసిన దాఖలాలున్నవి. అందుచేత యికముందు ఒక్కటె వుండాలె. అట్లా వక్కటే దానికి ఏమతానికి అర్హత వున్నదో నిర్ణయిస్తారండి అన్నాడు యీజబ్బారుసాబు. యీజల్సా ఆసఫునగరులో డిసెంబరు ౨౫, ౨౬, ౨౭, ౨౮ తారీఖులలో జరుగుతుందంట. దీనికి టిక్కెట్లుకూడ ఏర్పాటు చేసినారు. ౫,౨-౧ అంట. యీటకెట్లు కొన్నవారేదాంట్లో కూర్చొని మాటలాడాయిని పండితుల ముల్లాల కుస్తీని సభాసదుల భాభోరావములను అన్నింటిని జూడవచ్చును ఏమో ఉచితముగా రానిస్తే మెల్లగా వకనాడు పోయి చూచివద్దామనుకొని వుంటిని లెండి.

గాంధీవస్తాడు! చూచుకోండి!

ఈనోటీసులో యీక్రిందివారికి దావత్ ఇచ్చినారు. వస్తారాసరెలేకపోతే పారిపోయినారు అనుకొంటాము అనెభావతున్నట్లుంది యీనోటీసు ధోరణి. ఎవ్వరెవ్వరి పేరు పెట్టిపిలిచినారంటే! వినండి!

మొట్టమొదటి దృష్టి ఆర్యసమాజము మీద బోయింది! మనసులో యెవరిమీద చాలాయిష్టం వుంటే వారిపేరె మొదలువస్తుందినుమా! అందులో పండిత్ రామచందర్‌జీ పెరు మొట్టమొదలే వుండి వీళ్లకు జతిగా మాలవీయా, మూంజీగాంధీ, టాగూరు, అంబేడ్కర్ వీరికిదావత్. వీరందరికి ప్రక్కబలంగా మన శివశ్రేష్ఠి భాగ్యరెడ్డివర్మగారు. క్రీస్తాన తరఫునుండి రోమునుండిపోపున్న, యితర దేశదేశ బిషప్పులున్న వస్తారంట. ముసల్మానుల తరఫునుండి కొందరున్నారు లెండి.

వచ్చినవాండ్లు వస్తారు!! చూడండి!!

థియాసాఫికల్ సొసైటీ తరఫున ముసలమ్మ బిసెంటమ్మగారికి దావత్ పోయింది. ఆమెకు చేతకాదో లేదో పాపం. ఏవైనా ఆమెవచ్చినా యెవ్వరువచ్చినా ఉర్దూలోనే లెక్చర్ కొట్టాలంట! లేకపోతే వారిభాష తరుమా చేయవల్సిందే. ఈ సొసైటీ తరఫున కర్నల్ అల్కాటు సాబుకు పోయింది. ఏటవ్వాలో పోయిందో! ఎవ్వరు తీసికొని పోయిండ్రో? ఖుద్దు జబ్బారుసాబే తీసుకోనిపోతే యీ హడావడంతా మనకు తప్పుతూ వుండేది. ఆర్కాటు యెన్నో యేండ్లక్రిందట చచ్చి మన్నమైపోయిండు. ఈ దీన్దారు గాండు చచ్చినవారిని గూడ గోరీలలో నెమ్మదిగా నండనిచ్చే అట్లు లేదు. లేక వారి దయ్యాలను గూడ పిలిపించే ఉచ్చాటన ఆహ్వాన మంత్రాలు వీరివద్దనున్న వేమో యెవరికెరుక. బ్రహ్మజ్ఞానతత్వం గాండ్లు చచ్చిన వాండ్లతో మాట్లాడుతారంట అందుచేత జబ్బారుసాబు బాగా సంగతులు తెలుసుకొనే నోటీసు (రిజిస్టరు జవాబుతలబు ద్వారా లేకుండవచ్చు) పంపినారు.

గొప్పతప్పు

అయితే అందరినీ పిలిచినారు కాని యింకా చాలా మతాలవాండ్లకు దావతు యియ్యంది గొప్పతప్పు అనిఅంటాను, చెంచులు, కోయలు, గాండులు, సనాతనులు, సిద్దీలు, రెడ్డిండియనులు, ఆస్ట్రేలియాఆదిమ నివాసులు, పిలిప్పైయిను ద్వీపవాసులు జైనులు, బౌద్ధులు, లంబాడీలు, నీలిమీకారులు, భిల్లులు, యిట్లాంటివారి నందరినీ విడిచిపెట్టినారు వీండ్లందరిలో ఎక్కువ ... వారికి మాత్రం పేరంటము పిలుపు ... కోపంవచ్చిందంట సనాతనులు!

మాసనాతనసంఘాయీలు ... జబ్బారుసాబుకు వ్రాసినారంట ... సాబు గారు జవాబిట్లా యిచ్చినారంట ... దఖలా మతంగాదు మీదా ... మీదాంట్లోకి యితర మ ... మీరు అస్పృశ్యత పప్పూకూడ ... మీతో వాదించేది యేమిఫాయిదా ... ను ఉత్తర ప్రత్యుత్తరాలు ... నిజమైన మతలబు ...

అలంగీరు మజహాబ్ ... దీందారువాండ్లు చూపించినారు ౨౭ ... వట దానికి అలతూరాలేవో ... గ్రహించవచ్చును అలంగీరు మజహాబులో ... లేకు కులములేదు-వర్ణ ... !

ముందుంది ముసల్మానులు

యిట్లాంట జల్సాకు జిల్లా పోలీసువారు సెలవిచ్చినారని వింటున్నాము ఇదియే నిజమైతే ...

కముండుండనేవు[illegible]. హిందు ముసల్మానులలో మనస్తాపములు. జిల్లాలో వదర్శి[illegible] తిట్టుకోకుండా వుంటారా అప్పుడే హిందూస్థానమునుండి ముల్లాలు పండితుల సరకు వ్యాగన్ల వ్యాగన్లుగా దిగుచున్నదంట. అగ్ని పర్వతాలు నిప్పుకక్కినట్లే యుంకేమున్నది. యీ [illegible]లో నేటివరకు హిందూ ముసల్మానుల [illegible]భావముతో వున్నారు [illegible]జిల్లాల [illegible] బాగు లేకుండే హిందూ ముసల్మానులలో ఉద్రేకము [illegible]సంభవింపవచ్చు [illegible] కల్లోలము జరుగవచ్చును [illegible] [illegible] ఆలోచింపవలసినది

అమెరికాలో ఆత్మహత్యలు

౧౯౩౧ వ సంవత్సరములో యీ క్రింది ప్రకారము చావులు సంభవించినవి

౧౭ వేలమంది ఖూనీచేయబడినారు

౩౩ ,, ,, మోటారు క్రింద పడి చచ్చినారు

[illegible]౦ ,, ,, ఆత్మహత్య చేసికొనినారు

మొత్తం ౬౨౦౦౦ మంది.

యీలెక్కను బట్టి చూచిన ఆదేశములో ప్రతి దినము ౧౭౬ నిముషములకొక నిరపరాధుడు చచ్చినారు, ఇదే నాగరికతా [illegible]

హైదరాబాదు

మలేరియా నివేదిక

౧౩౪౨ ఫసలి [illegible]

౧౩౪౨ వ ఫసలీ [illegible]లో హైదరాబాదు నగరమునందున్న ఆసుపత్రులయందును ఔషధశాలలయందును మలేరియాకై చికిత్స పొందినవారి సంఖ్య క్రిందివిధముగా నున్నది.

	౧౩౪౦	౧౩౪౧	౧౩౪౨ ఫసలీ
ఉస్మానియా ఆసుపత్రి	[illegible]	౧౧౩౦	[illegible]
విక్టోరియా జనానా ఆసుపత్రి	[illegible]	[illegible]	[illegible]
దూద్బౌలి ఔషధశాల	[illegible]	[illegible]	[illegible]
కమాటిపుర ఔషధశాల	[illegible]	[illegible]	[illegible]
యాకుత్పుర	౩౬౦	[illegible]	[illegible]
మొత్తము	[illegible]	[illegible]	[illegible]

యాకుత్పురా, [illegible], గౌలి, హుస్సేనిఆలం — యీచోట్లలో యిప్పటికిని వ్యాధి యున్నది ముఖ్యముగా హుస్సేనిఆలం [illegible] [illegible] చోట్లలో మలేరియా అధికారులకు ప్రవేశము నిరాకరింపబడెను.

నివేదన మాసమందు [illegible] బావులు పూడ్చబడెను ఇపుడుండు బావులు [illegible] మాన్లు [illegible] [illegible] మాన్లు చమురుతోను శుద్ధిచేయబడెను. [illegible] మాన్లును, మురుగు [illegible] మాన్లు జలకారీలు [illegible] [illegible]బడెను.

[illegible]లో [illegible] లేదు. [illegible] [illegible] బాగు [illegible] దేశములలో [illegible].

[illegible] గార్డెన్ [illegible], ఒక [illegible]లో [illegible] లార్వాలు కనబడెను. ఈ [illegible] [illegible] శుద్ధిచేయబడి స్వాధీనము [illegible].

"మాట నిల్పుకొనుడు"

"పార్లమెంటు ఫెడరేషనుకు ఒప్పుకొనియున్నది"

కన్సర్వేటివు యిండియా కమిటీలో థామ్సను గారి హితబోధ

లండను డిశంబరు, ౧౭

కన్సర్వేటివు యిండియా కమిటీలో సర్ జాన్ థామ్సన్ గారు ప్రసంగించిరి ఇండియాలో రాజ్యపాలనా పద్ధతి క్రమముగ నెట్లు మారుచుచచ్చినది తెల్పిరి తర్వాత [illegible] [illegible] యిచ్చిరి ..[illegible] స్వాతంత్ర్యపు మాట నటుంచి. ఫెడరేషను సమస్యను రక్షణల సమస్యను ఆదరభావముతో పరిష్కరించుటకు పార్లమెంటువారు ఒప్పుకొని యున్నారు ఫెడరేషనులో చేరవలెనా వద్దా యను విషయమును సంస్థానాధిపతులే [illegible]కోవలసి యుండును గనుక ప్రభుత్వము పై [illegible] [illegible] సాధారణ [illegible] యుండకపోవచ్చును [illegible] ప్రజలలో నూటికి ౧౦ మంది మాత్రమే రాజకీయ పురోభివృద్ధిని గోరుచున్నారు. మిగతవారు దానికి వ్యతిరిక్తులుగనే యున్నారనియు చెప్పుట సరికాదు పార్లమెంటు తనమాట నిల్పుకొనవలెను." [illegible]

పి. సి. రే. గారి పుట్టినదినము

పి. సి. రే గారి ౭౭ వ పుట్టినదిన మహోత్సవసందర్భమున [illegible] కౌనుహాలులో జరిగినసభలో రవీంద్రనాథటాగూరు [illegible] [illegible] [illegible] ౧౭ [illegible] [illegible] లర్పింపబడెను.

కేరళ అస్పృశ్యతా [illegible] కాన్ఫరెన్సు

డిశెంబరు ౨౭ తేదిగురువాయూరునందు జరుగుట

కేరళ అస్పృశ్యతా నివారణ కాన్ఫరెన్సు గురువాయూరు [illegible] డిసెంబరు ౨౭ తేదీన జరుపుటకు [illegible] జరుగు [illegible] కేరళ అస్పృశ్యతా నివారణ సంఘాధ్యక్షులగు [illegible] గోపాల మీనవ్ గారి ప్రకటన వలన తెలియుచున్నది

బొంబాయినుండి బంగారు [illegible]

డిశంబరు ౧౦ వ [illegible]తో [illegible] బొంబాయినుండి [illegible] రూపాయల విలువగల బంగారము ఎగుమతి చేయబడెను బంగారు [illegible] నప్పటినుండి యిప్పటివరకు [illegible] రూపాయల విలువగల బంగారము బొంబాయినుండి ఎగుమతి చేయబడెను

'డాక్టర్ మూర్తి 'స్

ఆడంబరముకాదు "జీవసుధ" అనుభవమే కారణము మోసముకాదు!

శుక్లనష్టము [illegible] (గనేరియా) బహుమూత్రము [illegible] మలేరియా [illegible] మేహకారకములచేగాని రక్తము [illegible] [illegible]. ధాతుపుష్టి తగ్గినను దేహమునో బలములు నిరసించినను దాంపత్య సుఖానుభవ శక్తి లేకపోయినను, అట్టివారికి అత్యద్భుతమగు బలమునొసగు రాజౌషధము "డాక్టర్ మూర్తి, స్ జీవసుధయే" దీని [illegible] పరిశోధించి యున్నారు. జీవితాశ [illegible] స్త్రీబాల వయోవృద్ధులు మా జీవసుధను సేవించి జీవశక్తులను పొందియున్నారు వెల ౧ సీసాకు రు ౪.౦.౦

ప్రసాదిక

(స్త్రీలపాలిటి కల్పతరువు)

ఋతుశూలలు ఋతుబద్ధము. ఎరుపు, [illegible] [illegible] గర్భాశయమును [illegible] గర్భధారణ యోగ్యమగును. [illegible] సౌఖ్యమును పొందిరి

వెల సీసాకు రు ౪-౦-౦ ౦౪ సీసాకు రు ౨ ౪-౦

మహాభృంగామలక తైలము

మెదడును చల్లపరచి శిరోవాతములను [illegible] [illegible] ౧-౦-౦ [illegible] [illegible] వెల సీసా రు ౧-౦-౦ [illegible] [illegible] అర్శమొలలు [illegible] హరించును వెల ౦౪ [illegible] రు ౨-౦-౦

[illegible] స్త్రీల కుసుమ బహుమూత్ర [illegible] శుక్లనష్టము [illegible] గ్యారంటి [illegible] [illegible] తెలియును

డాక్టరు కృష్ణమూర్తి శ్రీకృష్ణకుటీరము (హనుమకొండ) సోల్ యేజంట్సు భవాని కంపెని నల్లగొండ (నిజాం)

సమస్తమయిన సంస్కృతాంధ్ర గ్రంథములు [illegible] [illegible] మాకువ్రాసిన బడును [illegible]. మా [illegible] [illegible] కోరినవారికి ఉచితముగ పంపబడును

గోలకొండ పత్రిక
[illegible]
బుధవారము

రైతుల సంకటము

సుమారు రెండు సంవత్సరముల క్రిందట పుట్టి యిప్పుడు ప్రపంచమంతయు వ్యాపించి బాధించుచున్న ఆర్థిక దుస్థితి యొక్క ఫలితమే యున్నది. వస్తువుల ధరలింకను అతిహీనములుగ నున్నవి. ఈ దుస్థితివలన తక్కినవారికంటె రైతుల కెక్కువ సంకటము కలుగుచున్నది. భూమిశిస్తును చెల్లింపవలసినవాడు రైతు. ధాన్యముల ధరలు తగ్గుటవలన పూర్వముండిన శిస్తునే కట్టుటకు యిప్పు డెక్కువ ధాన్యమును అమ్మవలసి వచ్చుచున్నది. పంటలెక్కువైనందున పడిపోయిన ధరలైనచో చింతయుండదు. మన దేశమందు పంటలేమియు యెక్కువకాలేదు. ఇతర దేశములకు చెందిన కారణాంతరములచే ధరలు తగ్గినవి. ఇందువలన ప్రతి రైతుకు భారమధికమైనది.

ఇట్లు ప్రపంచమునకంతయు సమానమైన ఆర్థికదుస్థితికి మన రాష్ట్రమందు మరికొన్ని యితర కారణములు తోడై రైతులకు సంకటమును కలిగించుచున్నవి. కొన్ని స్థలములలో పైరులు వేయు అదనులకు [illegible] సమయమందు వర్షము లేకపోవుటయు, కొన్నిచోట్ల కురిసినప్పటికిని వర్షములు మిక్కుటముగనో కావలసినంతకంటె తక్కువగనో పడుటయు, కొన్నిచోట్ల పశువుల వ్యాధులు ప్రబలముగా నుండుటయు, రైతు మొదట విత్తనములు కొనుట మొదలుకొని పంటచేతికి చేసిన ఖర్చు పంట పూర్తియైన పిమ్మట ధాన్యమమ్మినప్పుడు దొరకకపోవుటయు, కొన్ని కారణములు. తక్కిన జిల్లాలన్నను రాష్ట్రమందు అతివృష్టియో అనావృష్టియో అకాలవృష్టియో ఈ సంవత్సరమందు సామాన్యమైనదని స్టాటిస్టిక్సు శాఖవారి నివేదనలను బట్టియు గ్రామవార్తలను బట్టియు చెప్పవచ్చును. కొన్ని గ్రామములనుండి వచ్చినవార్తలను, పన్ను కట్టవలసిన కాలము సమీపించుచుండుటవలన తొందరపడుచున్న రైతుల చిక్కులను తెలుపువానిని యిదివరకే ప్రకటించియున్నాము. కొన్ని గ్రామములలో రైతులు తమ సమీపస్థులగు రెవిన్యూ శాఖాధికారులను శిస్తుల భారమును కొంత తగ్గించుటకై ప్రార్థించినట్లును తెలియుచున్నది.

ఇట్టిసమయమున దయామయులగు శ్రీ మహా ఘ॥ వ॥ నిజాముగారి ప్రభుత్వము తమ చిక్కులను బాపుకొను మార్గము నెరుగని బీదరైతుల కష్టములను శ్రద్ధతో విచారించుట తగును. ఏమాత్రమును దయలేక అప్పిచ్చియుండిన షాహుకార్లొకరి కొక్కరు తమ బాకీలను చెల్లించవలసియు, ఇంకొకరి కెక్కువ ప్రభుత్వమునకు శిస్తులను [illegible] పోనీయకుండ కట్టుమనియు ఆర్థికదుస్థితి ప్రబలి దానికితోడు పంటలు హీనమని తోచు నీసమయమున రైతులను బాధించుట న్యాయముగాదు. మన ప్రభుత్వమువారు సుమారు రెండు నెలల క్రిందటనే రైతుల చిక్కులను తగ్గించుటకై శిస్తులు వసూలు చేయు కాలమును మార్చియుండిరి. ఇందువలన ధాన్యమునకు సరియైన ధరలకు రైతులు అమ్ముకొనుటకు కాలము దొరకునని ప్రభుత్వమువారి యుద్దేశ్యము. ఇందుకు ప్రభుత్వమువారు ప్రశంసనీయులే అయినను దానివలన నొక్కటి దైవము తెలుసును [illegible] యన్నట్లు రెండు నెలల క్రిందటి ధరల పరిస్థితులిప్పటికి విశేషము బాగుపడలేదు, కావున రైతుకు మంచిధరలకమ్ముకొను యవకాశము లభింపగలదను యాశ భగ్నమైనది. ఇందుచేత, అధికారులు దయాయుతులై సరియగు విచారణచేసి నిజముగా రైతులకు సంకటమెక్కువగా యున్నచోట్లలో అనుకూలమైన శిస్తు తగ్గింపులు గావించుటకు ప్రభుత్వమువారేర్పాటు చేసెదరని యాశించుచున్నాము.

అస్పృశ్యతా నివారణోద్యమములు

తూర్పుగోదావరిమండల హిందూమహాజనసభ పిఠాపురమహారాజాగారి యగ్రాసనాధిపత్యమున సమావేశమై అస్పృశ్యతా నిర్మూలనమునుగూర్చి చర్చించెను. మొదట అస్పృశ్యుల ఉద్ధరణమునకై మొదట రామమోహనరాయి వంటివారు పడిన శ్రమలనన్నింటిని [illegible] మార్గము ననుసరించుటకై నూతులు చెఱువులు, సత్రములు పాఠశాలలు, వైద్యశాలలు, దేవాలయములు మొదలగు సర్వజనోపయోగిస్థలములలోనికి అస్పృశ్యులను గూడ ప్రవేశింపనియ్యవలెనని ప్రవేశమునిచ్చుటయందును అదియొక మహాపరాధమని తలంచి ప్రజాభిప్రాయము ఒత్తిడికి భయపడి కాక, త్రికరణశుద్ధిగా నమ్మి చేయవలెనని యుపన్యసించిరి. తమకోటలో నున్నతమ సొంతదేవాలయములోనికి అస్పృశ్యులను రానిచ్చుటకు తమ కట్టియభ్యంతరము న్నలేదనిరి. అయినను సంస్థానమందలి గ్రామాంతరములలోని దేవాలయములకు తాను యజమానిగా ధర్మకర్తమాత్రమే అయినందున ఆదేవాలయముల లోనికి అస్పృశ్యులను రానిచ్చుటకు తనకధికారము లేనటుల [illegible] మద్రాసు హైకోర్టువారిచ్చిన తీర్పు [illegible] ఉన్నదని మహారాజాగారు చెప్పిరి [illegible] సభ ముగిసెను.

డిశంబరు ౨౯ వ తేదినాడు [illegible] గ్రామమునందు కంచెర్ల వెంకటసుబ్బయ్య చౌదరిగారి యాధిపత్యమున జరిపిన అస్పృశ్యతానివారణసభలో యీదిగువతీర్మానము నేకగ్రీవముగా నామోదించిరి.

"ప్రస్తుత దేశకాల పరిస్థితులను పూర్తిగా గ్రహించినవారమై హిందూమతములో సాంఘిక, ఆర్థిక, రాజకీయాభివృద్ధికి యాటంకముగానున్నటువంటియు పుట్టుకమాత్రముచే [illegible] వారిని పశుపక్ష్యాదుల కన్న హీనముగా చూచుచున్నటువంటియు అంటుదోషమును రూపుమాపుటకు గౌరవముగా హరిజనులను యింటింటిపనులయందు ప్రవేశపెట్టుటే మొదటిమార్గముగా తలంచి మా మా గృహములందు వారిని ప్రవేశపెట్టుటకు తీర్మానించుచున్నాము" అని తీర్మానమునకు సమ్మతించినవారిలో ౫౦ మంది స్త్రీపురుషులుండిరి.

ఈ తీర్మానము ననుసరించి [illegible] గ్రామములు తమ యిండ్లలో హరిజనులను [illegible] బావులలోనికి హరిజనులను తోడుకొనిరి.

డిశంబరు ౨౩ వ తేదిన [illegible] గాంధిమహాత్ముడు హరిజనులు దేవాలయములలోనికి రాగూడదను సనాతనుల వాదమును [illegible] వారితో చర్చించెను.

[illegible] మండలిలో సవర్ణులుకాని హిందువులు [illegible] దేవాలయములలోనికి అన్ని తెగల హరిజనులనుగూడ రానీయవలెనని యేకగ్రీవముగా తీర్మానించినంతనే ఆ దేవాలయములలోనికి [illegible] రానిచ్చిరి.

ఆంధ్రరాష్ట్రమున హరిజన సేవాసంఘప్రచారము సల్పుచున్న శ్రీయుతులు కాశీనాథుని నాగేశ్వరరావుగారు, మాగంటి బాపినీడు, చెరుకువాడ నరసింహము, [illegible] వెంకటకృష్ణముగారు డిశంబరు ౧౦ వ తేది మధ్యాహ్నము విశాఖపట్టణము చేరి సాయంకాలము ౫-౩౦ గంటలకు బహిరంగసభజరిపి అందు అస్పృశ్యతను నిర్మూలింపవలసిన యుపన్యసించిరి.

౧౨-౧-౩౨ వ తేదినాడు సుమారు ౭ గంటలకు [illegible] కలాసుపేట [illegible] సుమారు ౩౦౦ మంది హరిజనులు సమావేశమై హరిజనులను దేవాలయములోనికి రానిచ్చుటకు తీర్మానించిరి. [illegible] ఆ దేవాలయములో పూజ [illegible] ప్రసాదము [illegible] చిరి.

అస్పృశ్యతానివారణకై [illegible] మహారాష్ట్రమందు [illegible] తీవ్రప్రచారము చేయుచున్నారు.

[illegible] అఖిలభారత అస్పృశ్యతానివారణమండలి పేరు "అఖిలభారత అస్పృశ్యసేవక సంఘము" మార్చబడినది. పశ్చిమగోదావరి హిందూసేవా సంఘము పేరు "పశ్చిమగోదావరిజిల్లా అస్పృశ్యతానివారణసంఘము" అని మార్చబడినది.

డిశంబరు ౧౦ వ తేదినాడు ఆంధ్రవిశ్వవిద్యాలయము [illegible] హాలులో శ్రీకాశీనాథుని నాగేశ్వరరావుగారికి సన్మానము సంగతైకై సభజరిపినప్పుడు [illegible] మాగంటి బాపినీడుగారు, నాగేశ్వరరావుగారు చెరుకువాడ నరసింహముగారు విద్యార్థులు తమ సెలవులలో అస్పృశ్యతా నిర్మూలనమునకై ప్రయత్నించవలెనని [illegible].

విశాఖపట్టణములో [illegible] సీతారామస్వామి [illegible] సూర్యనారాయణగుప్త [illegible] అంగీకరించి ౨౫ జిల్లాసంఘము ఏర్పాటుచేసిరి.

డిశంబరు ౧౧ వ తేదినాడు [illegible] అస్పృశ్యతానివారణసంఘము సమావేశమై [illegible] జిల్లాలో ప్రస్తుతము కావలసిన [illegible] అల్లూరి రామకృష్ణంరాజుగారి ప్రతిపాదించగా అస్పృశ్యతానివారణ [illegible] జిల్లాసంఘమునకు [illegible] సభ్యులను ఎన్నుకొనెను.

[illegible] హిందూసేవాసంఘ [illegible] యాధిపత్యమున సభజరిగెను. [illegible] అస్పృశ్యులను ప్రవేశమిచ్చు [illegible] ప్రవేశపెట్టు [illegible] తీర్మానము [illegible] అస్పృశ్యతానివారణసంఘము [illegible] సుబ్బారావుగారు ప్రవేశపెట్టిన హరిజన దేవాలయప్రవేశానుకూలమగు తీర్మానముల [illegible] గురువాయూరు దేవాలయప్రవేశ సందర్భమున గాంధీ కేలప్పగారి [illegible] తీర్మానములు ప్రతిపాదింపబడి మహాసభలో సభికసంఖ్యాధిక్యముచే ఆమోదింపబడెను. [illegible] అస్పృశ్యతానివారణసంఘము ఏర్పరచిరి.

డిశంబరు ౧౧ వ తేదినాడు [illegible] కృత్తిక పండుగ మహోత్సవసందర్భమున సుబ్రహ్మణ్యదేవాలయము లోనికి అస్పృశ్యులకు ప్రవేశమొసంగిరి. ఇప్పటినుండియు ప్రవేశము నిచ్చుచున్నారు.

సేలంపురపాలక సంఘసభయందు ఆది ద్రావిడసభ్యులు ప్రతిపాదించిన తీర్మానమును సభవారు ఏకగ్రీవముగ నామోదించిరి. బడ్జెటునందు మిగిలిన ఆదాయమును హరిజనుల క్షేమమునకై వెచ్చింపవలెనను తీర్మానము ఆమోదింపబడెను.

బెజవాడలో హైందవ [illegible] సంఘమువారు అస్పృశ్యత హిందూసంఘ కళంకము గనుక దానిని నిర్మూలించుటకు సవర్ణులందరు ప్రయత్నము చేయవలెననియు, దేవాలయప్రవేశమునందు సవర్ణులకును సమానహక్కులుండవలెననియు, గురువయ్యూరు దేవస్థానములోనికి హరిజనులకు ప్రవేశమొసంగి మహాత్ముని ప్రాణములను కాపాడుటకు జామొరినుగారిని కోరవలెననియు తీర్మానములు చేయబడెను. వానిప్రతులు జామొరినుగారికిని మహాత్మునకును పంపబడెను.

డిశంబరు ౧౧ వ తేదినాడు సాయంకాలము [illegible] అస్పృశ్యతా నిర్మూలనసంఘసభ [illegible] గారి అగ్రాసనత్రిందజరిగెను. ఆసభలో [illegible] రాజగోపాలాచారిగారుపన్యసించిరి. దేవాలయములలోనికి హరిజనుల ప్రవేశము కోరుచు సభవారేకగ్రీవముగ నామోదించిరి.

డిశంబరు ౧౭ వ తేదినాడు [illegible] జిల్లా (మైసూరు) హరిజన కాన్ఫరెన్సు బదూరునందు జరిగెను. దేవాలయ ప్రవేశమునకు ప్రభుత్వసహాయము కోరుచు గురువయ్యూరు దేవాలయప్రవేశసమస్య ఫలించునటుల దైవమును ప్రార్థించుచు సభవారు ఏకగ్రీవముగ తీర్మానించిరి. [illegible] దేవాలయసంఘసభ్యుల ఎన్నికలు జరుగబోవును. దేవాలయములోనికి హరిజనులను రానిచ్చుటకు అనుకూలురగువారినే మాత్రమే ఎన్నుకొనునటుల అస్పృశ్యతా నిర్మూలనసంఘమువారు కృషిసల్పుచున్నారు. సభ్యత్వమునకు ప్రయత్నించుచు కొందరివలన ప్రాతఃకాలకముగ వారిఅభిప్రాయములు [illegible] నబడుచున్నవి. సంఘమువారు [illegible] ప్రచారము చేయుచున్నారు.

స్వరాజ్యాందోళన పరిస్థితులు

ఈ సత్యాగ్రహుల క్రిందట తిరువళ్ళూరి సముద్రతీరమున [illegible] ఉపన్యాసము నొసగినందుకు పోలీసు వారు శ్రీ [illegible] గారిని అరెస్టు చేసిరి.

శాంతం ముఖర్జీయను నొక కాలేజి విద్యార్థి లైసన్సు లేక పిస్తోలునుంచుకొన్నందున ౩ సంవత్సరముల కఠిన శిక్ష విధింపబడెను.

రాజకీయ హత్యల సందర్భమున అరెస్టు చేయబడిన అనంతసింగారి విడిచిపెట్టబడెను. మరి ౩ గురిని పోలీసు పహారాలో నున్నారు.

సుప్రసిద్ధ కాంగ్రెసు ప్రచారకులును న్యాయవాదులును కే. యం. మున్షీ గారి [illegible] మున్షీ గారిని మాతృసేవకై డిశంబరు ౧౧ వ తేదినాడు విడుదల జేసెను.

డిశంబరు ౧౧ వ తేదినాడు బొంబాయిలో ఆర్డినెన్సు క్రింద యిద్దరు వాలంటీర్లను పికటింగుకు మూలకారకులని ఎంచి సి. ఐ. డి పోలీసువారు అరెస్టు చేసిరి.

కన్ననూరులో డిశంబరు ౪ వ తేదినాడు గాంధి దినోత్సవ సందర్భమున కరపత్రములను పంచి ఉపన్యసించినందుకు ౫ మంది [illegible] ౧౫ రూ॥ జరిమానా విధింపబడెను.

దినాజపూరు బాంబు కేసునందు తీర్పు చెప్పి పాట్నా ఆడిషనల్ సెషన్సు జడ్జిగారు [illegible] వదిలిరి.

[illegible] వీధిలో ఊరేగింపు జరిపినందుకు [illegible] స్త్రీలకు చెరి ౩ నెలల శిక్ష విధింపబడెను.

కలకత్తా దక్షిణ విభాగమున [illegible] దొరకినందున విప్లవ కర్మలతో సంబంధము గల్గియున్నారను అనుమానముపై పోలీసులు ౧౪ మంది [illegible] యువకుల నరెస్టుచేసిరి.

డిశంబరు ౧౨ వ తేదినాడు గుంటూరులో విదేశవస్త్రముల దుకాణముల వద్ద పికెటింగు చేయుచు [illegible] అరెస్టయిరి.

నెల్లూరులో [illegible] ఇద్దరు వాలంటీర్లు కాంగ్రెసు కరపత్రములను [illegible] పోలీసువారిచే అరెస్టు చేయబడిరి.

కాళ్ళబేవి [illegible] పోలీసు లాకప్పునుండి [illegible] కాంగ్రెసువారుల నరెస్టు చేసిరి. బొంబాయి కాంగ్రెసు కార్యాలయము [illegible] వశపరచుకొనిరని తెలియవచ్చెను.

డిసెంబరు ౧౩ వ తేదినాడు [illegible] జిల్లా కాంగ్రెసు డిక్టేటరు ఊరేగింపును [illegible] రూపాయల జరిమానా విధింపబడెను.

డిశంబరు ౧౧ వ తేదినాడు కంచి కాంగ్రెసు డిక్టేటరు ఇంకొక వాలంటీరును [illegible] అరెస్టు చేయబడిరి.

అహమ్మదాబాదులో డిశంబరు ౧౩ వ తేదినాడు విదేశవస్త్రముల దుకాణముల పికెటింగు చేయుచుండగా ముగ్గురు వాలంటీర్లరెస్టు చేయబడిరి. ఇంకొక వాలంటీరును విదేశ వస్త్రములను దహనము చేయుచుండగా అరెస్టు చేసిరి.

సేలం నివాసియగు ఒక వాలంటీరును [illegible] సవరణచట్టము సె॥ ౧౭ (౧) ప్రకారము నేరమునకు అరెస్టు చేసిరి.

స్వదేశీ వస్తువులనే ఉపయోగించవలెనని హెచ్చరిస్తూ ప్రభాతభేరీలు నగరమంతటను ప్రచారము చేసెను.

డిసెంబరు ౧౩ వ తేదినాడు కలకత్తాలో ముగ్గురు స్త్రీలు కాంగ్రెసు కమిటీ తరఫున జాతీయ గీతాలు పాడుచు విదేశీ బ్యాంకులయెదుట పోవుచుండగా అరెస్టయిరి. ఇంకను మరి ముగ్గురు పురుషులరెస్టయిరి.

ఢిల్లీలో గాంధీ గౌరవ దినోత్సవము జరిపినందుకు ౩ గురు కాంగ్రెసు వాలంటీర్లకు ౩ నెలల శిక్ష ౫౦ రూపాయల జరిమానాను డిశంబరు ౧౩ వ తేదినాడు విధింపబడెను. రాజద్రోహపూరితమైన యుపన్యాసము నిచ్చినందుకు మౌల్వీ ఫజుల్ రహమాన్ గారికి ౨ సం॥ల కఠినశిక్ష విధింపబడెను. జాతీయపతాక వందనము చేసినందుకు ౩ గురు వాలంటీర్లకు ౬ నెలల శిక్ష ౫౦ రూపాయల జరిమానా విధింపబడెను.

ఒక ఎనిమిదేండ్ల వాలంటీరు ఢిల్లీలో సారా దుకాణముల పికెటింగు చేసినందుకు [illegible] విధింపబడెను. ముగ్గురు మహమ్మదీయులు [illegible] ఊరేగింపు జరుపుచు పోలీసువారు వెళ్ళిపొమ్మన్నను పోనందున ఆరేసి నెలలు శిక్ష విధింపబడెను.

డిశంబరు ౧౪ వ తేదినాడు బొంబాయిలో కాంగ్రెసు యువకసంఘ కౌన్సిలు సభ్యులు [illegible] ఊరేగింపు [illegible] అరెస్టు చేయబడిరి. [illegible] ఊరేగింపు జరుగుచుండగా పోలీసులు [illegible] కౌన్సిలు సభ్యుల [illegible] అరెస్టు చేయబడిరి.

[illegible] ౧౧ మంది వాలంటీర్లరెస్టు చేయబడిరి.

[illegible] స్వరాజ్య ఆశ్రమములో [illegible] ౧ నెల [illegible] ౫ నెలలవరకు శిక్షలు విధింపబడెను.

బహిష్కరణ [illegible] అట్టలతో ఊరేగుచున్న [illegible] ౬ నెలల శిక్ష విధింపబడెను.

నవంబరు ౧౬ వ తేదినాడు కాంగ్రెసు వాలంటీర్లకు [illegible] ౬ నెలల కఠినశిక్షయు ౫౦ రూపాయల జుల్మానాయు విధింపబడెను.

లక్నో స్వదేశీ ప్రదర్శనమైనప్పటినుండి అచటి కాంగ్రెసువారును నగరములోను జిల్లాలోను బహిష్కరణము తీవ్రముగా సాగించుచున్నారు. విదేశీగుడ్డలను పికెటింగు చేసినందుకు రెండువారముల క్రిందట ౫౫ గురు అరెస్టయిరి.

సత్యార్థ ప్రకాశము

మహర్షి స్వామి దయానంద సరస్వతుల వారి హిందీ గ్రంథమునకు అనువాదము, పుటలు ౬౫౦ డబల్ క్రౌను సైజు కాగితములు. చాలచౌక. ౧ ప్రతికి ౨-౦-౦ హాలి మాత్రమే. లేక ౧-౧౨-౦ కల్దారు, [illegible] కొనుడు లేదా మరల [illegible] లభింపదు.

దొరుకు స్థలము:—

ఆర్యసమాజ మందిరము
సుల్తాను బజారు
దక్షిణ హైద్రాబాదు


EDSU Fabrics ను గురించి

మీ స్నేహితులనడుగుము!

మీ స్నేహితులు చాలామంది వారి సొంతమునకు వారికుటుంబములకు, వారియింటికి యడ్సువస్త్రములను వాడుచున్నారు. ఈ క్రొత్త సరకును గూర్చి వారియభిప్రాయము నడిగి తెలిసికొనుము.

అన్నిటికంటె క్రొత్త రకములలోను డిజైనులలోను యడ్సు వస్త్రములు ఆశ్చర్యము గల్గించునంత తక్కువ వెలలకు యివ్వబడునని వినినప్పుడు వారుకూడ నమ్మకములేకయే యుండియుందురు. అయితే వారు ఒకసారి కొన్నతరువాత వారికి నమ్మకము కల్గినది.

వారు పరుపుగుడ్డలకొఱకును, చీరెగుడ్డలకొఱకును, టీగుడ్డలకొఱకును, తువాలులకొఱకును మరల మరల వచ్చుచున్నారు. యడ్సువస్త్రములు సర్వోత్తమమైనవనియు, గట్టివనియు, వాటి వెలలవల్ల మందు యంతేనా సౌలభ్యమైనవి మరియేవియులేవని మా వారెరుగుదురు.



కప్పుకొను గుడ్డలు

అసమానమైన రకము. నిరము గానుండును. గ్యారంటీ ఇచ్చి చేయబడును. గజము కి ౧౧ అ. మొదలు.




చీరెగుడ్డలు

పట్టువలె కనబడునట్టి చేయబడిన వాయిలు ... చిత్రములు తీర్చియున్నది. గజము ౧ కి ... మొదలుకొని గలవు. ఇంకను ఇట్టి సాటిలేనిగుణము లును ... అనేకములైన అలంకార వస్తువులు ఇంతకంటె తక్కువ ధరలకు ఇక్కడ దొరకగలవు

మావద్దనున్న షాపులో నూ ... లు యున్నవి. వాటిలో ముఖ్యముగా రుచించువాట్ని మా ... మేము చేర్చుకొనినాము. స్టోరులలో ... అత్యంత ... కలిగించును.
(ఇచ్చినధరలు హాలీ సికా,-)





కిటికీగుడ్డలు

కిటికీగుడ్డలు ... సామానులను కప్పుటకు ...

EDSU Fabrics

యడ్సు వస్త్రములు అల్లాఉద్దీను బిల్డింగ్, పత్తరుగట్టి, హైదరాబాద్.

పల్లెటూరి ప్రజల నివేదనము

రామప్పగుళ్లు

(విద్వాన్ ... తి. కం. తిరువేంగళాచార్యులు)

[illegible]

వ్యవసాయ ప్రదర్శనము

మహబూబునగరము

[illegible]

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము	రూ 3,36,00,000
వసూలయిన	1,68,00,000
రిజర్వు,	20,00,000

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము [illegible] అంతర్గత ముఖ్య వ్రక్రియయములతో రూ 500లు, రూ 1000లు [illegible] పాలసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా [illegible] అనుకూలముకొరకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుంచి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుము.

[illegible], హైదరాబాదు (దక్కను) [illegible], సికిందరాబాదు దక్కను)

దిస్టార్ ఆఫ్ ఇండియా
వి అండు జి అష్యూరెన్సు కంపెని లిమిటెడ్ మదరాసు

[illegible] శ్రీ. [illegible]

[illegible]

స్టార్ పాలసిదే మీ అవసరములను పూర్తిచేయుచున్నది

[illegible] (అన్నిటి) [illegible] ప్రజలకు అవసరమైయున్నది.

[illegible] 1,00,000, [illegible] 1,50,000

[illegible]

[illegible] **చీఫ్ సెక్రటరి** [illegible]

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్
హైదరాబాదు దక్కన్

వడ్డీల వివరము

[illegible] సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	1½%
[illegible] సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	4%
[illegible] కరెంటు ఎకౌంట్లు ([illegible])	3½%
[illegible] కరెంటు ఎకౌంట్లు ([illegible])	3%

ఎకౌంట్లు [illegible] తెరువ వచ్చును.
ఫిక్సడ్ [illegible] తీసుకొన బడును.
[illegible] వివరములు. బ్యాంకునందు తెలుసుకొన వచ్చును.
బ్యాంకు ఉదయం 9 గంటలనుండి తెరచి యుండును.

డి. యస్. శాస్త్రి. ఎం. [illegible] సెక్రటరి } ఎస్. ఎమ్. [illegible] [illegible]

జ్యోతిష్యము

[illegible]

[illegible] 510-A ([illegible])
[illegible]
హైదరాబాదు (దక్కన్)

స్వదేశీ స్టేషనరి కావలయునా?

[illegible]

[illegible]
హైదరాబాదు

ఖుమాలియతులు

అనుకూలమగు షరతులు

క్రొత్త పద్ధతులు, మొదలగు నిబంధనలచే [illegible] చేసియున్నాము. [illegible] ధరలు [illegible] మాత్రమే.

గోలకొండ పత్రికాలయము,
హైదరాబాదు

R[illegible] 5

RegNo.M.2185

STAMP

Printed and published by [illegible] Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.